
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
బుధవారం
11 ఫిబ్రవరి 2026
పేజీలు : 8
Follow :



# చండూరులో నేడే పోలింగ్

- ఉత్కంఠ భరితమైన ఓటరు తీర్పు నిక్షిప్తం..!
- 'సైలెంట్ మోడ్'లో జోరుగా సాగిన ప్రలోభాల పర్వం..?
- ప్రలోభాల మత్తులో చిత్తవుతున్న ఓటు..?
- ఓటుకు రూ.2 వేల నుంచి రూ.5 వేల వరకు పంపిణీ..?
- గ్రామ పంచాయతీ రికార్డును మున్సిపల్ పోలింగ్ అధిగమించేనా..?
- ఓటరు అంతిమ తీర్పు.. అధికార కాంగ్రెస్ వైపా.. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ వైపా..?
- సర్వం సిద్ధం చేసిన అధికారులు.. బారులు తీరనున్న ఓటర్లు




**చండూరు ఫిబ్రవరి 10 (జనంసాక్షి)**
ఆసక్తిగా ఎదురుచూస్తున్న చండూరు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ఘట్టం నేడే (బుధవారం) జరగనుంది. గత కొన్ని రోజులుగా హోరాహోరీ ప్రచారంతో దద్దరిల్లిన చండూరు పట్టణం.. ప్రచారం ముగియడంతో 'సైలెంట్ మోడ్'లోకి వెళ్లింది. గడిచిన 24 గంటలుగా తెరవెనుక రాజకీయాలు, ఓటర్లను మచ్చిక చేసుకునే ప్రయత్నాలు ముమ్మరంగా సాగాయి. నేడు ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఓటర్లు తమ తీర్పును బ్యాలెట్ బాక్సులలో నిక్షిప్తం చేయనున్నారు. బహిరంగ ప్రచారం ముగియగానే అభ్యర్థులు అసలు సిసలైన 'ఎలక్షన్ మేనేజ్‌మెంట్'కు తెరలేపారు. చండూరు గెలుపు అన్ని పార్టీలకు ప్రతిష్టాత్మకం కావడంతో మనీ, మందు ఏరులై పారింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. సాధారణ వార్డుల్లో ఒక్కో ఓటుకు రూ. 2 వేల నుంచి రూ. 3 వేల వరకు పంపిణీ జరిగినట్లు తెలుస్తోంది. ఇక ఇంచ్ బై ఇంచ్ పోటీ ఉన్న వార్డుల్లో, కీలకమైన సామాజిక వర్గాల్లో ఈ రేటు రూ. 5 వేల వరకు పలికినట్లు సమాచారం. పోలీసులు, ఎన్నికల అధికారుల నిఘా నేత్రాలను ఛేదించుకుని మరీ అభ్యర్థులు తమ అనుచరుల ద్వారా పంపిణీ కార్యక్రమాన్ని గుట్టుచప్పుడు కాకుండా కానిచ్చేశారని వినికిడి.

**హైదరాబాద్ ఓటర్ల రాకపై ఉత్కంఠ**
చండూరు ఓటు హక్కు ఉండి, ఉపాధి కోసం హైదరాబాద్‌తో పాటు ఇతర నగరాల్లో స్థిరపడిన వారిపైనే అభ్యర్థుల ప్రధాన దృష్టి ఉంది. వారిని రప్పించేందుకు ప్రయాణ ఖర్చులతో పాటు ప్రత్యేక ప్యాకేజీలను ఆఫర్ చేశారు. చాలామందికి ముందుగానే ఆన్‌లైన్ (యూ పి ఐ), ద్వారా నగదు బదిలీ చేసి, తమకే ఓటేయాలని ప్రమాణాలు చేయించుకున్నారు. అయితే, నేడు (బుధవారం) సాధారణ పనిదినం కావడంతో, హైదరాబాద్‌లో సెలవు దొరకని ఉద్యోగులు, కార్మికులు ఓటు వేసేందుకు ఎంతమంది వస్తారనే దానిపై అభ్యర్థుల్లో టెన్షన్ నెలకొంది.

**పోలింగ్ శాతం పెరిగేనా?**
గత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో చండూరు పరిసర ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది. ఓటర్లు చైతన్యవంతంగా కదిలి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. మరి ఈసారి జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో ఆ రికార్డు బద్దలవుతుందా? గ్రామ పంచాయతీ ఎన్నికల కంటే ఎక్కువ పోలింగ్ శాతం నమోదవుతుందా? అనేది ఆసక్తికరంగా మారింది. అధికారులు సైతం పోలింగ్ శాతాన్ని పెంచేందుకు విస్తృత చర్యలు చేపట్టారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు.

**ప్రధాన పార్టీలకు సవాల్‌గా..**
ఈ ఎన్నికలు ప్రధాన పార్టీలకు సవాల్‌గా మారాయి. ఓటర్లు అంతిమంగా ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారనేది తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి చండూరు ఓటర్లు పట్టం కడతారా? లేక ప్రధాన ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీల వైపు మొగ్గు చూపుతారా? అన్నది చర్చనీయాంశంగా మారింది. ప్రచారంలో అన్ని పార్టీలు తమదైన శైలిలో హామీలు గుప్పించాయి. అయితే, నిశ్శబ్ద ప్రచారంలో జరిగిన ప్రలోభాలు ఓటరు నాడిని ఏమైనా మారుస్తాయా.. అన్నది చూడాలి.
ఏర్పాట్లు పూర్తి పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళవారమే పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన కేంద్రాలకు చేరుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పట్టణంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మొత్తానికి ప్రచార హోరు, ప్రలోభాల జోరు ముగిసింది. ఇక చండూరు ఓటర్ల అంతిమ తీర్పు కోసం వేచి చూడాల్సిందే..

**తొలి ఓటు' సందడి..!**
చండూరు మునిసిపల్ భవిష్యత్తును నిర్ణయించే ఈ కీలక పోరులో ఈసారి యువ ఓటర్లు నిర్ణయాత్మక శక్తిగా మారనున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత కొత్తగా ఓటు హక్కు పొందిన వేలాది మంది యువతీ యువకులు, ఈ మున్సిపల్ ఎన్నికల్లో మొదటిసారి తమ తీర్పును చెప్పబోతున్నారు. యువతపైనే అభ్యర్థుల ఆశలు తొలిసారి ఓటు వేయబోతున్న యువతలో కనిపిస్తున్న ఉత్సాహం అభ్యర్థుల్లో కొత్త ఆశలు చిగురింపజేస్తోంది. వీరిని తమ వైపు తిప్పుకునేందుకు ప్రధాన పార్టీల అభ్యర్థులు సర్వశక్తులూ ఒడ్డారు. మరి ఈ 'తొలి ఓటు' ఎవరి తలరాతను మారుస్తుందో వేచి చూడాలి.

# మునిసిపల్ పోలింగ్ కు పటిష్ఠ ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ
- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు
- కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసి, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



కల్లూరు ఫిబ్రవరి 10(జనం సాక్షి)
జిల్లాలో ఐదు మున్సిపాలిటీ లలో పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేశామని, ప్రజలు ఎటువంటి ఒత్తిళ్లు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. 11 తేదీ బుధవారం న నిర్వహించే మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా కల్లూరు మున్సిపాలిటీకి కల్లూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు ఎన్నికల సామాగ్రి పంపిణీ, కేంద్రాలతో పాటు రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం తనిఖీ చేశారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించి, పోలింగ్ సిబ్బందితో కలెక్టర్ మాట్లాడారు. ఓటర్ లకు బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పివో డైరీ నింపడం, అన్ని ఫార్మ్స్ ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీలింగ్, స్ట్రాంగ్ రూం కు తరలింపు తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులు నిర్వహించే వారికి ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను విజవంతంగా పూర్తి చేసిన స్పూర్తితో జిల్లాలో పురపాలక ఎన్నికలను పకడ్బందీ చర్యలతో ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఫిబ్రవరి 11 బుధవారం కల్లూరు, మున్సిపాలిటీ లలో వార్డు కౌన్సిలర్ స్థానాలకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, ఫిబ్రవరి 13న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను వెల్లడిస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత కు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని వివరించారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించి ఆయా కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరా ద్వారా నిరంతర పర్యవేక్షిస్తామని, సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఎటువంటి ఒత్తిడులు, భయాందోళనలు లేకుండా తమ ప్రజాస్వామ్య మైన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని అన్నారు. ఓటు హక్కు అందరి భాద్యత అని, ప్రతి ఓటు విలువైనదని, ఓటర్లు అందరూ నిర్ణిత సమయానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చి, ఎవరి ప్రభావానికి లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని కలెక్టర్ కోరారు. ఎన్నికల సజావు నిర్వహణకు పూర్తిస్థాయిలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేసి, మైక్రో అబ్జర్వార్లను నియమించినట్లు వివరించారు. ఎన్నికల సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు, తిరిగి పోలింగ్ కేంద్రాల నుండి స్ట్రాంగ్ రూమ్ కు తరలింపుకు సరిపడా బస్సులను సిద్ధం చేసినట్లు, పోలీస్ ఎస్కార్టుతో బందోబస్తుకు కార్యాచరణ చేసినట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛ, న్యాయబద్ధంగా జరిగేలా అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు. పోలింగ్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు, పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, ఎన్నికల ప్రత్యేక అధికారి చెలపతి రావు, ఎమ్మార్వో పులి సాంబశివుడు, మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం ఘన విజయం

ఖమ్మం, జనవరి 10 (జనం సాక్షి)



ఖమ్మం నగరంలో విజయ ఏజెన్సీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్‌లైన్ కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం ఘన విజయంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమాధికారి డా. విజేత వేల్పుల ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో కంప్యూటర్ నైపుణ్యాలు యువతకు అత్యంత అవసరమని, వాటి ద్వారా ఉపాధి అవకాశాలు విస్తృతంగా పెరుగుతాయని తెలిపారు. పేద మరియు అవసరమైన విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న విజయ ఏజెన్సీస్ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్ కంప్యూటర్ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు మరియు అవార్డులు అందజేశారు. కార్యక్రమ నిర్వాహకురాలు విజయ నూతి మాట్లాడుతూ ఇప్పటికే 5 బ్యాచెస్‌ను విజయవంతంగా పూర్తి చేశామని, పేద మరియు అర్హత గల విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ అందిస్తూ భవిష్యత్తులో మరిన్ని శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు.

ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ గా

# శ్వేత ప్రియాంక

**రామన్నపేట, ఫిబ్రవరి 10 (జనంసాక్షి):**



రామన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ గా సివిల్ సర్జన్ ఎంబిబిఎస్, ఎమ్ ఎస్, ఓ బిజీ, ఉస్మానియా గోల్డ్ మెడలిస్ట్, డాక్టర్ శ్వేతా ప్రియాంక మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. వైద్యులు , వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. అందుబాటులో ఉన్న వైద్యులతో అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రత్యేక శ్రద్ధతో గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి ప్రసూతి సేవలను మెరుగుపరుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు, వైద్య సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలతో సన్మానించారు.



## సిపిఐ సీనియర్ నాయకులు దొటి పాండరయ్య మృతి ఆయన మృతి పట్ల పలువురి సంతాపం

**కనగల్లు, ఫిబ్రవరి 10 (జనం సాక్షి)**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల సహాయ కార్యదర్శి, సీనియర్ నాయకులు మండలంలోని కురంపల్లి గ్రామవాసి దోటి పాండరయ్య బ్రెయిన్ స్ట్రోక్ తో మంగళవారంమృతి చెందాడు. సిపిఐ పార్టీలో పనిచేస్తూ పార్టీ ఏ పిలుపునిచ్చిన ప్రజా పోరాటంలో ముందుండి వ్యవసాయ కూలీల కోసం పనికి తగ్గ కూలి ఇప్పించటం తో పాటు, గీత కార్మికుల హక్కులు, కార్మికుల అర్హతను బట్టి ఎక్సైజ్ అధికారులతో చర్చించి ఐడి కార్డులను ఇప్పించి పింఛన్ జీవనోవృతి పొందేలా కృషిచేసిన వ్యక్తి పాండురంగని పలువురు పార్టీ నాయకులు ఆయన సేవలను నెమరేసుకున్నారు. పార్టీలో గ్రామ శాఖ , మండలం, జిల్లా శాఖలో వివిధ హోదాలో పనిచే సి, పార్టీ ఏ బాధ్యత అప్పగించిన నిర్వర్తించేవాడని పేర్కొన్నారు. పాండరయ్య మృతి పార్టీకి తీరనిలోటని గుర్తు చేసుకుంటూ, ఆయన చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి ఎర్రజెండా జోహార్లు అర్పించారు. అనంతరం పాదరయ్య కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతదేహాన్ని సందర్శించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెళికంటి సత్యం మాజీ ఎమ్మెల్యే సీపీఐ జాతీయ కార్యదర్శి పల్ల వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, లోడంగి శ్రవణ్ కుమార్, నాయకులు గుర్రం వెంకటరెడ్డి, కర్నాటి వెంకటేశం, జిల్లా యాదయ్య, మండల కార్యదర్శి గంట సత్యనారాయణ, జినుకుంట్ల ఆంజనేయులు, గట్టిగుండ్ల నరసింహ, జోగు సురేందర్, జోగు కృష్ణయ్య, తలారి ఈశ్వరయ్య, లచ్చయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లెపల్లి ఆదిరెడ్డి కూడా పాల్గొన్నారు.



## లింగగూడెం లో టీబి ముక్తభారత్ స్పాట్ ఎక్సరే క్యాంపు నిర్వహణ

**పెనుబల్లి, ఫిబ్రవరి 10(జనం సాక్షి)**

పెనుబల్లి మండలం,లంకా సాగర్ పీ హెచ్ సి పరిధిలోనిలింగగూడెం పల్లె దవాఖానాలోమంగళవారం వైద్యశిభిరం నిర్వహించారు.టీబీ ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగామెగా టీబీ, ఏసీఎఫ్, పోర్టబుల్ స్పాట్ ఎక్సరే క్యాంపును లంకసాగర్ వైద్యాధికారి డాక్టర్ చింతా కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా టీబీ ప్రోగ్రామ్ ఆఫీసర్డాక్టర్ వరికోటి సుబ్బారావు క్యాంపును పరిశీలించారు. కార్యక్రమంలోక్షయవ్యాధి నివారణ?నిర్మూలన అవగాహనలో భాగంగాగ్రామ ప్రజలకు టీబీ వ్యాధిపై సమగ్ర అవగాహన కల్పించడం జరిగింది.టీబీ నివారణకు ఆరు నెలలు నియమితంగా మందులు వాడితేకచ్చితంగా పూర్తిగా నయం అవుతుందని వివరించారు.ఇంతకుముందు టి బి గుర్తింపు ప్రధానంగా స్పుటమ్ పరీక్షలపైనే ఆధారపడగా,ప్రస్తుతం కొత్త సాంకేతికతతో పోర్టబుల్ ఎక్సరే యంత్రం ద్వారాగ్రామ స్థాయిలోనే ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం లో అప్పట్టికప్పుడే ఎక్సరే చేసి వెంటనే లక్షణాలను గుర్తించి అవసరమైన సత్వర చికిత్స అందిస్తున్నామని తెలిపారు.క్యాంపులో లో 89 మందికి స్పాట్ ఎక్సరే నిర్వహించగా,89 మంది నుండి స్పుటమ్ నమూనాలు సేకరించి టీ బి హబ్ కు పంపించడం జరిగిందని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ పి. రత్నకుమారి, తాసిల్దార్ వీరభద్ర నాయక్, పంచాయితీ కార్యదర్శి వై శ్రీను, పీహెచ్ఎన్ సుగుణ దేవి,ఆరోగ్య పర్యవేక్షకులు బి. నాగేశ్వరావు,అంగన్వాడి సూపర్వైజర్ రాజ్యలక్ష్మి,టీబీ కోఆర్డినేటర్ ప్రభాకర్, ఎస్ టి ఎస్ సురేష్ ,ఎక్సరే టెక్నీషియన్ కనకారావు, టీబీ హెచ్ వి కెశైలజ,డీపీఎం వెంకట్ ,ఎం ఎల్ హెచ్ పి లు, ఏ ఎన్ ఎం లు , అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యత తో కూడిన భోజనం అందించాలి

- గర్భిణీ స్త్రీలకు క్రమం తప్పకుండా గుడ్లు అందించాలి
- అంగడిపేట సర్పంచ్ రమావత్ చిరంజీవి

**పి.ఏ.పల్లి,ఫిబ్రవరి 10 (జనంసాక్షి)**

పి.ఏ.పల్లి మండలం అంగడిపేట గ్రామంలో అంగడిపేట సర్పంచ్ రమావత్ చిరంజీవి అంగన్వాడీ పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు వండిన అన్నం,కూరలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కూర్చొని భోజనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం అందించాలని ఆయన అంగన్వాడి సిబ్బందికి సూచించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందించే పోషక ఆహారాలను అందించాలని మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని ఆయన వారికి సూచించారు. విద్యార్థులకు ప్రతి వారం గుడ్లు అందించాలని సిబ్బందికి సూచించారు.అంగన్వాడీ సెంటర్ కు వచ్చే గర్భిణీ స్త్రీలకు క్రమం తప్పకుండా గుడ్లు అందించాలని అన్నారు.



## మున్సిపల్ పోలింగ్‌కు సర్వం సిద్ధం:ఆర్డీవో సూర్యనారాయణ..

కోదాడ,( జనం సాక్షి):



కోదాడ పట్టణంలోని సీసీఆర్ విద్యా నిలయం పంపిణీ కేంద్రం నుంచి ఎన్నికల అధికారులు మంగళవారం పోలింగ్ సామాగ్రిని ఆయా కేంద్రాలకు తరలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సూర్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 491 మంది సిబ్బంది పీఓ, ఏపీఓ, ఓపీఓ విధుల్లో పాల్గొంటున్నారని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర సామగ్రితో సిబ్బంది తమకు కేటాయించిన బూతులకు చేరుకున్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా సుమారు 200 మంది పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని వివరించారు.నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పట్టణమంతా పోలీసుల పహారాలో ఉందని స్పష్టం చేశారు.ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## మహర్షి డిగ్రీ కళాశాలలో డిజిటల్ క్లాసులు ప్రారంభం

**సూర్యాపేట(జనంసాక్షి):**



జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల మహర్షి డిగ్రీ కళాశాలలో మంగళవారం డిజిటల్ క్లాసులను ఆ కళాశాల ప్రిన్సిపాల్ పల్లె నగేష్, చైర్మన్ జిన్నె రమాదేవి ప్రారంభించి మాట్లాడారు.విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు.ఆధునాతన సౌకర్యాలతో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుతో పాటు డిజిటల్ క్లాసులను ప్రారంభించినట్లు తెలిపారు.వీడియోలు, యానిమేషన్లు, గ్రాఫిక్స్ ద్వారా క్లిష్టమైన అంశాలను కూడా దృశ్య రూపంలో వివరించడం వల్ల విద్యార్థులు సులభంగా అర్థం చేసుకోవచ్చని అన్నారు.డిజిటల్ పద్ధతిలో పాఠ్యాంశాలను బోధించడం వల్ల చదువుపై మరింత ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు.సాంకేతిక పరిజ్ఞానంను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ విద్యార్థులు ఉన్నత విద్య, ఉద్యోగాలలో రాణించేలా కృషి చేస్తున్నామన్నారు.డిగ్రీ ఫస్ట్ ఇయర్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ కోర్సును కూడా ప్రారంభించి తరగతులను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ నారాయణ ప్రవీణ్ రెడ్డి, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు నిర్మూలిద్దాం బాలికల విద్యను ప్రోత్సహిద్దాం

### ప్రచార సదస్సులో మాట్లాడుతున్న సర్పంచ్లు ఇటికాల శ్రీనివాస్, అనుములపూరి నాగయ్య, సంకరమర్ది నిరంజన్ రెడ్డి

**పెన్ పహాడ్, ఫిబ్రవరి 10 (జనంసాక్షి) :** బాల్య వివాహాలను నిర్మూలించి బాలికల విద్యను ప్రోత్సహించాలని గ్రామ సర్పంచులు ఇటికాల శ్రీనివాస్ అనుములపూరి నాగయ్య, సంకరమర్ది నిరంజన్ రెడ్డి, అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెన్ పహాడ్,మాచారం, అనంతారం, అనాజిపురం, దోస పహాడ్, నాగుల పహాడ్, అన్నారం, అన్నారం బ్రిడ్జి, పొట్లపహాడ్, సింగారెడ్డి పాలెం గ్రామాలలో జస్టిస్ చిల్డ్రన్, యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో బాల్యవివాహాలు నిర్మూలనపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్లు మాట్లాడుతూ బాల్య వివాహాలు నిర్మించడంలో భాగస్వాములు అవుతావని, మా గ్రామాలలో బాల్య వివాలు జరగకుండా చూస్తామని చూస్తామని వారనన్నారు ఈ సందర్భంగా ఎయిడ్ ఎన్జీవో మండల కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ వగ్గు సోమన్న మాట్లాడుతూ 2006 బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు



అబ్బాయికి 21 సంవత్సరాలు లోపు ఎవరైనా పెళ్లిళ్లు చేస్తే చట్ట ప్రకారం నేరం పెళ్లిళ్లు ప్రోత్సహించిన వారికి, పాల్గొన్న వారికి లక్ష రూపాయలు జరిమానా రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు విద్యాధర్, జానీ, సందీప్, భవాని, శ్రవణ్, నాగేశ్వరరావు, మాజీ ఆర్మీ సైనికుడు ఏపూరి నగేష్, ఎయిడ్ సి ఎస్ ఎం అలేందర్, గ్రామపంచాయతీ వార్డ్ నెంబర్లు ,ఫీల్డ్ అసిస్టెంట్లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాంబశివుడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### కునపురి లక్ష్మమ్మ కు నివాళులు అర్పించిన జాజుల శ్రీనివాస్ గౌడ్

**వలిగొండ మండలం ఫిబ్రవరి 10 జనంసాక్షి)** తెలంగాణ ప్రాంత భూమి బుక్ విముక్తి కోసం తమ విలువైన జీవితాలను దార పోసి పోరాడిన అమరవీరుల జీవిత చరిత్రలను రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ తరాలకు అందించడానికి నిక్షిప్తం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు .నేడు వలిగొండ మండలం దాసిరెడ్డిగూడెంలో తెలంగాణ ఉద్యమ పోరాటయోధులు కునపురి సాంబశివుడు, రాములు ల తల్లి లక్ష్మమ్మ నిన్న ఆకస్మికంగా మరణించిన విషయం తెలిసిన విషయమే దాసిరెడ్డిగూడెంలో లక్ష్మమ్మ చిత్రపటానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ సహచర బీసీ ఉద్యమ నేతలతో కలిసి లక్ష్మమ్మకు నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ గడ్డ ఉద్యమాలకు ఊట చెరువు లాంటిదని, తెలంగాణలో అణచబడిన ప్రజల హక్కుల కోసం తమ విలువైన ప్రాణాలను సమాజం కోసం అర్పించిన తెలంగాణ అమరవీరులను వారి ఆశయాలను భవిష్యత్ తరాలు గుర్తుంచుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు .తెలంగాణలో భూస్వామ్య వ్యవస్థ పై తిరుగుబాటు చేసి సమ సమాజం రావాలని పోరాడి అసువులు బాసిన వీరులు ప్రతి పల్లె నుండి ఉద్భవించారని పోరాటాల గడ్డ తెలంగాణకు అడ్డా అని నిరూపించారని వారి నిరూపమాన త్యాగాల ఫలితమే నీటి తెలంగాణ



స్వరాష్టమని ఆయన అన్నారు. తెలంగాణలో వేలాదిమంది వీరుల కు జన్మనిచ్చి సమాజం కోసం అంకితం చేసిన తల్లులు ప్రతి ఊరిలో ఉన్నారని అందులో దాసిరెడ్డిగూడెంలో రాజీలేని పోరాటం చేసిన సాంబశివుడు రాములను కన్నా తల్లి లక్ష్మమ్మని ఆయన కొనియాడారు .సమాజం కోసం తన ఇద్దరు బిడ్డలను అంకితం చేసిన లక్ష్మమ్మ చిరస్మనీరాలయు లని ఆయన తెలిపారు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల బిడ్డల చరిత్రను భవిష్యత్ తరాలకు అందించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోనపురి కవిత, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, వలిగొండ పట్టణ అధ్యక్షుడు నానంచర్ల రమేష్,నారి మల్లేష,జాజుల భాస్కర్, నరసింహ, జ్యోతి,శంకర్. బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన లెంకలపల్లి సర్పంచ్

**మర్రిగూడ, ఫిబ్రవరి 10 (జనంసాక్షి)** మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామానికి చెందిన దామెర మల్లయ్య అనారోగ్యంతో మంగళవారం మరణించడం జరిగింది. లెంకలపల్లి సర్పంచ్ అయితగోని పద్మ వెంకటేష్ గౌ?డ్రి కుటుంబ సభ్యులను పరామర్శించి 10,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# దోమల నివారణకు మందు

నూతనకల్ ఫిబ్రవరి 10( జనం సాక్షి) మండల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామంలో దోమల నివారణకు మంగళవారం గ్రామంలో సర్పంచ్ గాడుదుల లింగరాజు యాదవ్ ఆధ్వర్యంలో దోమల నివారణ కు మందు పిచికారి చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నారాయణ, ఏక స్వామి సుధాకర్ వెంకన్న శ్రీనాథ్ గౌతం, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

**మర్రిగూడ, ఫిబ్రవరి 10 (జనంసాక్షి)** మర్రిగూడ మండల కేంద్రంలో మంగళవారం సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ దేశంలో మూడోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం కి వచ్చి కార్మికులకు అన్యాయం చేస్తున్నారని ఆయన అన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకురావడం విద్యుత్ సవరణ చట్టం విత్తన బిల్లు ఉపసంహరించుకోవాలని ర్యాలీ చేయడం జరిగింది. ఫిబ్రవరి 12న దేశ నలుమూలల నుంచి కార్మికులు కర్షకులు మహిళలుమేధావులు యువత విద్యార్థులు అందరూ ఏకమై సమ్మె సైరన్ కు సిద్ధమైనారు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నక్క నరసింహ,రామావత్ రాజు నాయక్, ఉరిపక్క లింగయ్య,పగిళ్ల రామచంద్రం, పోలేపల్లి రాములు, సిలువేరు మహేష్, మైలారం నర్సింహా, సిల్వర్ వెంకటయ్య, బడే లక్ష్మీకాంత్, ఆవుల ముత్తయ్య, ఎడ్ల జంగయ్య, ఊరి పక్క అరవిందు, బొల్లెపల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# నిర్మాణరంగ కార్మికుల బతుకులు నిర్వీర్యం చేస్తున్న కేంద్రం : సిఐటియూ

**నాంపల్లి ,ఫిబ్రవరి 10(జనం సాక్షి)** మండలంలోని ఉప్పరిగుడం గ్రామంలో మంగళవారం భవన నిర్మాణ కార్మికుల్ని కలిసి ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు ఈ ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవళి యాదయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో 100% విదేశీ పెట్టుబడులను ఆహ్వానించి విచ్చలవిడిగా యంత్రాలు వాడటానికి అనుమతి ఇచ్చిన బిజెపి మోడీ సర్కార్,మరోపక్క నిర్మాణంలో వాడే ముడి సర్కుల ధరలు పెంచి సామాన్యుల ఇండ్ల నిర్మాణాలు తగ్గిపోయాయని వారన్నారు ఫలితంగా కార్మికులు చేతినిండా పని దొరకక అడ్డాల వద్ద పనులు కోసం ఎదురుచూపులు చూస్తున్న స్థితి ఉంది అని వారు ఆందోళన వ్యక్తం చేశారు సిఐటియు పోరాటాల ఫలితంగా బోర్డు నిధులు ఇన్సూరెన్స్ కంపెనీలకు తాకట్టు పెట్టే ఆలోచనను తాత్కాలికంగా నాడు పక్కకు పెట్టి నేడు మళ్ళీ అమలు చేస్తూ జీవో నెంబర్ 12 ను ప్రభుత్వం విడుదల చేసిందని వారు మండిపడ్డారు బోర్డులో నిధులు పుష్కలంగా ఉన్న కేంద్ర చట్టం ప్రకారం పెన్షన్ స్కాలర్షిప్ల అడ్డాల సదుపాయాలు సొంత ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం లాంటి పథకాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు అన్నారు కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు ఉపాధి హామీ కూలీలకు పొట్టను కొట్టే విబిజి రాంజీ చట్టాన్ని రైతు వ్యతిరేక విత్తన చట్టం విద్యుత్ సంస్కరణ చట్టం రద్దు చేయాలని రేపు సమ్మెని సబండ వర్గాలు పాల్గొని జయప్రదం చేయాలని వారు తీర్పునిచ్చారు ఈ కార్యక్రమంలో నేర్లకంటి వెంకటయ్య, ఉడుత లింగయ్య, కొల్లూరు శ్రీను, కే వెంకటేష్ కే గిరి, కే లింగయ్య, కృష్ణ, శీను, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు



# యూరియా కోసం రైతన్నలు ధర్నా

**వలిగొండ మండలం ఫిబ్రవరి 10 (జనం సాక్షి )** వలిగొండ మండలంలోని యూరియా బుకింగ్ యాప్ వల్ల ఎదురవుతున్న సమస్యలపై రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతన్నలు మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. యూరియా యాప్ లో బుక్ చేసుకున్న యూరియా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి సకాలంలో ఎరువులు పంపిణీ చేయాలని రైతన్నలు కోరారు.



# ఫిబ్రవరి 12న దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా



**భువనగిరి, ఫిబ్రవరి 10(జనం సాక్షి)**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె లో వ్యవసాయ కార్మికులు, పేదలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ఒక ప్రకటన ద్వారా కోరారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ సమ్మె కేవలం ఒక నిరసన కాదని ఇది ప్రజల బతుకుల కోసం మోదీ విధానాలపై ప్రజా తిరుగుబాటని తెలిపారు. ప్రధానంగా మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కొత్త ఉపాధి చట్టం విబి - జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు -2025 రద్దు చేయాలని, నూతన జాతీయ విత్తన చట్టాన్ని రద్దు చేయాలని, ఇన్సూరెన్స్ రంగంలో 100% ఎఫ్.డి.ఐ ని రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిశ్రమలను ప్రైవేటీకరించరాదని, సంఘటిత, అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలని, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరిని పర్మినెంట్ చేయాలని, ఉపాధి హామీ పనిని సంవత్సరానికి 200 రోజులకు పెంచి, రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలనే డిమాండ్స్ సాధన కోసం ఈ సమ్మె నిర్వహిస్తున్నామని అన్నారు. ఇది కేవలం ఉపాధి కోసం పోరాటం కాదని, ప్రజాస్వామ్యం కోసం, దేశ భవిష్యత్తు కోసమని ఈ సమ్మెలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, పేదలు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలి నర్సింహ పిలుపునిచ్చారు.

# విద్య, వైద్యం, యువతకు ఉపాధి కల్పనే ధ్యేయం

### ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్

### పేదలకు అండగా సామాజిక సేవా పథంలో ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్

### ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలి

చౌటుప్పల్, ఫిబ్రవరి 10(జనంసాక్షి)

సమాజంలో సామాన్యుడికి అత్యంత అవసరమైన విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు ప్రతి ఒక్కరికీ దక్కాలన్నదే ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ అన్నారు.ఆయన మాట్లాడుతూ పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదనే సంకల్పంతో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. నిరుపేద విద్యార్థులకు ఫీజులు చెల్లించి వారి కలలని నిజం చేస్తున్నామన్నారు. విద్యార్థులకు పుస్తకాలు,యూనిఫాంలు పంపిణీ చేయడం వంటి పనులు నిరంతరం కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.నిరుపేద కుటుంబాలపై ఖర్చు భారం పడకుండా, ఉచిత మందులు పంపిణి చేయడం, ఆపరేషన్లకు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎక్కడ ఏ పేదవాడు కష్టాల్లో ఉన్నాడని తెలిసినా స్వయంగా వారి దగ్గరకు వెళ్లి అండగా నిలిచి చేయూతనిస్తున్నామని తెలిపారు. మహిళలు, యువకులు స్వయం ఉపాధి పొందేలా అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ ఆర్థిక సాధికారతకు బాటలు వేస్తున్నామని తెలిపారు. నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇప్పించడమే కాకుండా, చిన్న వ్యాపారాలు చేసుకునే వారికి పెట్టుబడి సాయం అందిస్తున్నామని యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యువత ఇతరులపై ఆధారపడకుండా, తమ సొంత కాళ్లపై నిలబడేలా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యమన్నారు.మీ ఊరిలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కారం కోసం అవసరమైతే అధికారులతో, ప్రజాప్రతినిధులతో మాట్లాడతానని, ఒకవేళ ప్రభుత్వం స్పందించని పక్షంలో ప్రజల తరపున పోరాటం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజల కోసం ఎక్కడి దాకైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నానన్నారు.నా శక్తి మేరకు సమస్యలను పరిష్కరిస్తా లేని పక్షంలో ప్రభుత్వం నుండి సాధించుకునే వరకు పోరాడుదామని తెలిపారు. అన్యాయాన్ని ఎదిరించే ధైర్యం, కొత్త ఆలోచనలు యువతలో ఎక్కువగా ఉంటాయని సమాజం కోసం యువత ముందుండాలన్నారు.



## హాలియా మున్సిపాలిటీలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లు పూర్తి



**హాలియా, ఫిబ్రవరి 10 జనంసాక్షి:**

హాలియా మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించనున్న 2వ సాధారణ పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని కమిషనర్ ఏ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో అనుముల మండలంలోని ఐటీఐ ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలో పోలింగ్ సిబ్బంది పంపిణీ, స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.హాలియా మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 11 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇందుకోసం 22 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, ప్రతి కేంద్రంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించినట్లు వెల్లడించారు.పోలింగ్ కేంద్రాల్లో పరిశుభ్రత, తాగునీటి వసతి, శానిటేషన్ ఏర్పాట్లతో పాటు సరిపడా ఫర్నిచర్, విద్యుత్ సదుపాయం కల్పించారు. అలాగే పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు వెబ్ ప్రసార ఏర్పాట్లు చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక బాధ్యతాధికారి నియమించడంతో పాటు దివ్యాంగుల సౌకర్యార్థం వీల్‌చైర్లు అందుబాటులో ఉంచారు. ఓటర్లకు ఎండ, వర్షం నుంచి రక్షణగా టెంట్లు, వేచి ఉండే సదుపాయాలు, సహాయ కేంద్రాలు ఏర్పాటు చేశారు. దిశా సూచిక బోర్డులు, క్యూలైన్ నిర్వహణ చర్యలు చేపట్టారు.పోలింగ్ విధుల నిర్వహణకు మొత్తం 140 మంది సిబ్బందిని నియమించగా, భద్రతా పరంగా 100 మంది పోలీసు సిబ్బందిని మోహరించారు. ఎన్నికల పర్యవేక్షణ కోసం 3 రూట్ అధికారులు, 3 జోన్ అధికారులను నియమించారు. పోలింగ్ సిబ్బందిని పంపిణీ కేంద్రం నుంచి ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు 6 బస్సులు, 5 కార్లను ఏర్పాటు చేశారు.అదనంగా నియంత్రణ కేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు వైద్య సదుపాయాలు, అగ్నిమాపక భద్రతా చర్యలు, స్ట్రాంగ్ రూమ్ భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.అన్ని ఏర్పాట్లు సక్రమంగా పూర్తయ్యాయని, పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని అధికారులు పేర్కొన్నారు. హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## చండూరు మున్సిపాలిటీలో

# ఎన్నికలకు సర్వం సిద్ధం

### పోలింగ్ సామగ్రి పంపిణీ పూర్తి



**చండూరు, ఫిబ్రవరి 10 (జనంసాక్షి)**

చండూరు మున్సిపాలిటీలో నేడు జరగనున్న మున్సిపల్ ఎన్నికల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మేరకు మంగళవారం చండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రం ద్వారా పోలింగ్ సామగ్రిని సిబ్బందికి అందజేశారు. 10 వార్డుల్లోని 20 పోలింగ్ కేంద్రాలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇతర స్టేషనరీ సామగ్రిని అధికారుల సమక్షంలో పంపిణీ చేశారు.మొత్తం 20 పోలింగ్ స్టేషన్లకు గాను ప్రతి స్టేషన్ కు ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్ తో పాటు నలుగురు ఇతర అధికారులు కలిపి మొత్తం ఐదుగురు సిబ్బందిని (మొత్తం 100 మంది) కేటాయించినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నల్గొండ డీఎస్పీ శివరామరెడ్డి ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. సుమారు 65 మంది పోలీసు బలగాలను మోహరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ మల్లేష్ మరియు ఇతర అధికారులు పాల్గొని, సిబ్బందిని బస్సుల ద్వారా సంబంధిత పోలింగ్ కేంద్రాలకు పంపించారు. రేపు జరగబోయే ఎన్నికలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు మరియు జోనల్ ఆఫీసర్లు నిరంతరం పర్యవేక్షిస్తారని కమిషనర్ మల్లేశం పేర్కొన్నారు.

# షిలోహు మినిస్ట్రీస్ చర్చిలో ఉచిత వైద్య సేవలు

### ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ వారి సేవలు ప్రశంసనీయం





**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 10 (జనంసాక్షి):**

మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల షిలోహు మినిస్ట్రీస్ ప్రార్థన మందిర నిర్వాహకులు హైదరాబాద్ కు చెందిన ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ వారి సహకారంతో మంగళవారం ఉచిత వైద్య శిభిరం నిర్వహించి సుమారు 450 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో మాత్రమే లభించే ఖరీదైన వైద్య సేవలను సామాన్యులకు సైతం ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నగరంలోని ప్రముఖ ఆసుపత్రుల నుండి వచ్చిన ప్రత్యేక వైద్య నిపుణులు ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని రోగులను పరీక్షించారు. రక్త పరీక్షలు, షుగర్, బి.పి వంటి సాధారణ పరీక్షలతో పాటు, అత్యవసరమైన వారికి అక్కడికక్కడే ఉచితంగా ఎక్స్ రే, ఈసిజి తీసి నివేదికలను అందజేశారు. దంత సమస్యలతో బాధపడుతున్న వారి కోసం ప్రత్యేక దంత వైద్య విభాగం, గర్భిణీ స్త్రీలకు, పసిపిల్లలకు ప్రత్యేక వైద్య సలహాల విభాగాలు ఏర్పాటు చేశారు. కంటి చూపు సమస్యలున్న వందలాది మందికి పరీక్షలు నిర్వహించి అర్హులైన వారికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేయడంతో పాటు వైద్యులు సూచించిన రోగాల నివారణకు అవసరమైన వేల రూపాయల విలువైన నాణ్యమైన మందులను రోగులకు పూర్తిగా ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా షిలోహు మినిస్ట్రీస్, ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ నిర్వాహకులు మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేక వైద్యానికి దూరమవుతున్న పేద ప్రజలకు అండగా నిలవడమే తమ సంస్థల ముఖ్య ఉద్దేశమని భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఉచిత మెడికల్ క్యాంపు పర్యవేక్షకులుగా ఎడ్వర్డ్ మద్దెల, ప్రమీల మద్దెల, విద్యాసాగర్, కృప, సామ్యూల్, దేవకుమార్, శాంసన్, సదా నందం, ఆశ్రిత, వై. సంతోష, టోనీ సా మ్యూల్, ఇమ్మానియేల్, మహేందర్, జనార్ధన్, సుజాత, కవిత, మేరీ, పవిత్ర, వసంత, విజయ, రోహిణి, వై. అనిత, ప్రకాష్, విజయ్, రాజు, ప్రభుదాస్, విజయ్, అనుష, దామోదర్, వెంకటయ్య, లాజరస్, స్టీవెన్, నిస్సి, సెన్సి షారోన్, పద్మ, పార్వతి, విద్యావతి, పద్మావతి, అనిత, బ్లెస్సి, భవాని, చింటూ, ఈశ్వరమ్మ, రాములమ్మ, పద్మ, సుజాత, కవిత తదితరులు పాల్గొన్నారు.

